తెలంగాణ
TELANGANA MUCHATLU
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | సోమవారం - 03 - ఆగస్టు - 2026 | సంపుటి : 4 | సంచిక : 60 | పేజీలు : 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in

# ఉజ్జయిని అమ్మవారిని దర్శించుకున్న కేటీఆర్

- లష్కర్ బోనాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్
- బోనాలు తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అని వ్యాఖ్య
- రాష్ట్రంలో సమృద్ధిగా వర్షా లు కురవాలని అమ్మవారిని ప్రార్థన
- తెలంగాణ ఏర్పాటుతో బోనాలకు రాష్ట్ర పండుగ హోదా వచ్చిందని వెల్లడి

2లో



# స్వర్ణ పతక విజేతలకు సీఎం అభినందనలు

- కామన్వెల్త్ క్రీడల్లో భారత బాక్సర్లకు బంగారు పతకాలు
- సాక్షి చౌదరి, ప్రియ ఘంఘస్, అరుంధతి చౌధరికి శుభాకాంక్షలు
- దేశానికి గర్వకారణమన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్ష

2లో





# ఉజ్జయిని మహంకాళి సన్నిధిలో సీఎం

లష్కర్ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
రాష్ట్ర ప్రభుత్వం తరపున బోనం, పట్టువస్త్రాల సమర్పణ
అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ముఖ్యమంత్రి
మంత్రులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఉత్సవాల్లో..

**హైదరాబాద్, ఆగస్టు 2 (తెలంగాణ ముచ్చట్లు):** సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా కొనసాగాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఉత్సవాల్లో పాల్గొని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం తరపున జగన్మాతకు సంప్రదాయబద్ధంగా బోనం,

మిగతా 2లో..



# బోనాల ఉత్సవాలకు అమెరికా కాన్సుల్

- ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి బోనం సమర్పించిన లారా విలియమ్స్
- బోనాల విశిష్టతను మంత్రి పొన్నం ప్రభాకర్
- తెలంగాణ సంస్కృతిని ప్రపంచానికి చాటే పండుగగా అభివర్ణన
- సాంస్కృతిక బంధాలు మరింత బలోపేతమవుతాయని ఆశాభావం

**హైదరాబాద్, ఆగస్టు 2 (తెలంగాణ ముచ్చట్లు):** సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న హైదరాబాద్‌లోని అమెరికా కాన్సుల్ జనరల్ లారా ఈ. విలియమ్స్‌కు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె సంప్రదాయబద్ధంగా అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్, ఉజ్జయిని మహంకాళి ఆలయ విశిష్టతతో పాటు బోనాల పండుగ ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాధాన్యతను లారా ఈ. విలియమ్స్‌కు వివరించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు.ప్రతి ఏడాది అత్యంత వైభవంగా నిర్వహించే లష్కర్ బోనాల ఉత్సవాల విశిష్టతను, బోనం సమర్పణ అనంతరం నిర్వహించే సంప్రదాయ 'రంగం' కార్యక్రమం ప్రాముఖ్యతను కూడా మంత్రి వివరించారు. ఈ పండుగ తెలంగాణ ప్రజల భక్తి, విశ్వాసాలు, సాంస్కృతిక వైభవానికి ప్రతిబింబమని పేర్కొన్నారు. తెలంగాణ గొప్ప సంస్కృతి, సంప్రదాయాలను అంతర్జాతీయ వేదికపై పరిచయం చేసే

మిగతా 2లో..

# పార్టీ బలోపేతంపై ఈటల దిశానిర్దేశం

- ఓబీసీ మోర్చా నూతన నాయకులతో ఈటల రాజేందర్ సమావేశం
- మల్కాజ్‌గిరి పార్లమెంట్ పరిధిలో పార్టీ విస్తరణపై చర్చ
- ప్రజా సేవకు ప్రాధాన్యం ఇవ్వాలని నాయకులకు సూచన
- ప్రజల విశ్వాసానికి తగ్గట్టుగా పనిచేయాలని పిలుపు



**హైదరాబాద్, ఆగస్టు 2 (తెలంగాణ ముచ్చట్లు):** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు జేకే శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన పలు ప్రాంతాల ఓబీసీ మోర్చా నాయకులు ఆదివారం బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపిన ఈటల రాజేందర్, పార్టీ బలోపేతంపై పలు సూచనలు చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పార్టీ విస్తరణ, ప్రజా సమస్యల పరిష్కారం, చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు. పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసే అంశాలపై నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ, ప్రజలు పార్టీపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రతి నాయకుడి బాధ్యత అని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేయాలని సూచించారు. పార్టీ అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమమే ప్రతి కార్యకర్త లక్ష్యంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. సేవాభావంతో పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందాలని, సమిష్టి కృషితో పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

మిగతా 2లో..

# అఖిలకు హరీశ్‌రావు అండ

- ఎంబీబీఎస్ ఫీజు పూర్తిగా భరిస్తానన్న మాజీ మంత్రి
- నీట్ రాసిన విద్యార్థినికి ఆత్మీయ భరోసా
- మెరిడియన్ విద్యాసంస్థ సేవలను అభినందించిన హరీశ్‌రావు
- పేద విద్యార్థులకు అండగా నిలవాలని పిలుపు

**హైదరాబాద్, ఆగస్టు 2 (తెలంగాణ ముచ్చట్లు):** ఆర్థిక ఇబ్బందులతో వైద్య విద్యపై ఆందోళన చెందుతున్న అఖిల అనే విద్యార్థినికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అండగా నిలిచారు. ఎంబీబీఎస్ సీటు ఎక్కడ వచ్చినా పూర్తి ఫీజును తానే భరిస్తానని హామీ ఇచ్చి ఆమెకు మనోధైర్యం కల్పించారు. బీఆర్ఎస్ విడుదల చేసిన వివరాల ప్రకారం, నాలుగేళ్ల క్రితం అఖిల తండ్రి మృతి చెందడంతో కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంది. ఆ సమయంలో హరీశ్‌రావును ఆశ్రయించగా, ఆయన చొరవతో అఖిలను మెరిడియన్ విద్యాసంస్థల్లో 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదివించినట్లు పేర్కొన్నారు.ఇటీవల వైద్య విద్య ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ పరీక్షను అఖిల రాయగా, ఆమెను తన నివాసానికి ఆహ్వానించిన హరీశ్‌రావు ఆత్మీయంగా పలకరించి భోజనం పెట్టారు. వైద్య విద్యను కొనసాగించే విషయంలో ఎలాంటి ఆందోళన చెందవద్దని, ఎంబీబీఎస్ సీటు ఎక్కడ వచ్చినా పూర్తి ఫీజు తానే భరిస్తానని



భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ, ప్రతిభ కలిగిన పేద విద్యార్థులు ఆర్థిక కారణాలతో ఉన్నత విద్యకు దూరం

మిగతా 2లో..

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# పార్టీ బలోపేతంపై ఈటల దిశానిర్దేశం

(మొదటి పేజీ తరువాయి)

రానున్న రోజుల్లో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రతి నాయకుడు తన పరిధిలో చురుకుగా పనిచేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు గిరివర్ధన్ రెడ్డి, నందనం దివాకర్, ఓబీసీ మోర్చా నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. పార్టీ సంస్థాగత బలోపేతం, ప్రజా సేవా కార్యక్రమాలపై పలు సూచనలు, అభిప్రాయాలు వ్యక్తం చేశారు.



# బోనాల ఉత్సవాలకు అమెరికా కాన్సుల్

(మొదటి పేజీ తరువాయి)

అవకాశంగా ఈ సందర్శన నిలుస్తుందని పొన్నం ప్రభాకర్ అభిప్రాయపడ్డారు. అమెరికా కాన్సుల్ జనరల్ బోనాల ఉత్సవాల్లో పాల్గొనడం ద్వారా తెలంగాణ-అమెరికా మధ్య సాంస్కృతిక సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

లారా ఈ. విలియమ్స్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. బోనాల ఉత్సవాల్లో పాల్గొని తెలంగాణ సంస్కృతిని ప్రత్యక్షంగా అనుభవించడం ఆనందంగా ఉందని పేర్కొన్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, ఆలయ అధికారులు, ప్రజాప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. ఉత్సవాలు భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా కొనసాగాయి.



# ఉజ్జయిని మహంకాళి సన్నిధిలో సీఎం

(మొదటి పేజీ తరువాయి)

పట్టువస్త్రాలు సమర్పించారు. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, తెలంగాణపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు.

లష్కర్ బోనాల సందర్భంగా ఆలయ పరిసరాల్లో భక్తుల రద్దీ భారీగా కొనసాగింది. భక్తిశ్రద్ధల మధ్య ప్రత్యేక పూజలు, సంప్రదాయ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించగా, వేలాదిమంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఆలయ పరిసరాల్లో పోలీసులు విస్తృత భద్రతా ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

ఈ కార్యక్రమంలో అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్కతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బోనాల ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్నాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు ఐకమత్యంతో పండుగను జరుపుకోవాలని, బోనాల ఉత్సవాలు విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.





# పెరూలో ఘోర విమాన ప్రమాదం

- **కుప్పకూలిన పర్యాటకుల విమానం**
- **13 మంది దుర్మరణం**
- **జర్మనీ, స్పెయిన్, ఇటలీకి చెందిన పర్యాటకులు మృతి**
- **ప్రమాదంపై దర్యాప్తు ప్రారంభించిన అధికారులు**

**లిమా, ఆగస్టు 2 (తెలంగాణ ముచ్చట్లు):** దక్షిణ అమెరికా దేశమైన పెరూలో ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. పర్యాటకులతో వెళ్తున్న ఓ టూరిస్ట్ విమానం నజ్‌కా నగర శివారులో కుప్పకూలి పేలిపోవడంతో విమానంలో ఉన్న మొత్తం 13 మంది మృతి చెందారు. ఈ ఘటన దేశవ్యాప్తంగా విషాదాన్ని నింపింది. పెరూ మున్సిపల్ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, పెరూవియన్ సంస్థకు చెందిన ఎరోడియానా టూరిస్ట్ విమానం శనివారం ఇకా ప్రాంతం నుంచి నజ్‌కా వైపు బయలుదేరింది. విమానంలో 11 మంది విదేశీ పర్యాటకులతో పాటు ఇద్దరు విమాన సిబ్బంది ప్రయాణిస్తున్నారు. ప్రయాణ మధ్యలో నజ్‌కా నగర శివారులోకి చేరుకున్న సమయంలో విమానం ఒక్కసారిగా అదుపుతప్పి కిందకు దూసుకెళ్లి నేలపై కూలిపోయింది. ప్రమాదం జరిగిన వెంటనే విమానం భారీ పేలుడుతో మంటల్లో చిక్కుకోవడంతో అందులో ఉన్న వారంతా సజీవదహనమైనట్లు అధికారులు తెలిపారు. మృతుల్లో ఇద్దరు జర్మనీ, ఇద్దరు స్పెయిన్, ఏడుగురు ఇటలీకి చెందిన పర్యాటకులు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఇద్దరు విమాన సిబ్బంది కూడా ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని గుర్తింపు ప్రక్రియ చేపట్టారు. విమానం కుప్పకూలడానికి గల ఖచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. సాంకేతిక లోపమా, వాతావరణ పరిస్థితుల ప్రభావమా అనే కోణాల్లో అధికారులు విచారణ చేపట్టారు. ప్రమాద స్థలంలో శిథిలాలను పరిశీలిస్తూ ఆధారాలు సేకరిస్తున్నారు. ఈ ఘటనపై పెరూవియన్ పౌరవిమానయాన అధికారులు సమగ్ర దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి గల కారణాలను నిర్ధారించి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.





# ఉజ్జయిని అమ్మవారిని దర్శించుకున్న కేటీఆర్

**హైదరాబాద్, ఆగస్టు 2 (తెలంగాణ ముచ్చట్లు):** సికింద్రాబాద్‌లోని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి లష్కర్ బోనాలు ఆదివారం ఘనంగా కొనసాగాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు అర్చకులు, ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కేటీఆర్‌ను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఆలయ ప్రాంగణంలో భక్తులతో కలిసి కేటీఆర్ అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. బోనాల వేడుకల సందర్భంగా ఆలయంలో భక్తుల రద్దీ అధికంగా ఉండగా, పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధల మధ్య కొనసాగాయి. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, బోనాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే గొప్ప పండుగ అని అన్నారు. కులాలు, మతాలకు అతీతంగా ప్రజలందరూ కలిసి జరుపుకునే ఈ పండుగ తెలంగాణ సమాజ ఐక్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. సమైక్య రాష్ట్రంలో బోనాల పండుగకు తగిన గుర్తింపు లభించలేదని కేటీఆర్ వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రిగా కేసీఆర్ బోనాలను రాష్ట్ర పండుగగా ప్రకటించారని గుర్తు చేశారు. అమ్మవారి ఆశీస్సులతోనే తెలంగాణ రాష్ట్రం సాకారమైందని కేసీఆర్ ఎప్పుడూ చెప్పేవారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దేవాలయాల అభివృద్ధికి నిధులు కేటాయించి పండుగలను ఘనంగా నిర్వహించామని తెలిపారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సంతోషంగా ఉండాలని, పాడిపంటలతో తెలంగాణ సస్యశ్యామలంగా మారాలని అమ్మవారిని ప్రార్థించినట్లు కేటీఆర్ తెలిపారు. రైతుల సంక్షేమం, ప్రజల సుఖశాంతుల కోసం ప్రత్యేకంగా మొక్కులు చెల్లించుకున్నానని చెప్పారు. బోనాల వేడుకల్లో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు. భక్తిశ్రద్ధల నడుమ కొనసాగుతున్న లష్కర్ బోనాలు తెలంగాణ సంస్కృతి, ఆధ్యాత్మిక వైభవాన్ని ప్రతిబింబిస్తున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు.



# స్వర్ణ పతక విజేతలకు సీఎం అభినందనలు

**హైదరాబాద్, ఆగస్టు 2 (తెలంగాణ ముచ్చట్లు):** గ్లాస్గోలో జరుగుతున్న కామన్వెల్త్ క్రీడలు-2026 మహిళల బాక్సింగ్ పోటీల్లో స్వర్ణ పతకాలు సాధించిన భారత బాక్సర్లు సాక్షి చౌదరి, ప్రియ ఘంఘాస్, అరుంధతి చౌధరిలకు తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, అంతర్జాతీయ వేదికపై భారత జెండాను రెపరెపలాడేలా చేసి దేశానికి గర్వకారణంగా నిలిచిన ముగ్గురు క్రీడాకారిణులను అభినందించారు. వారి అంకితభావం, క్రమశిక్షణ, నిరంతర శ్రమ విజయానికి కారణమయ్యాయని ప్రశంసించారు. కఠోర సాధనతో బాక్సింగ్ బరిలో అద్భుత ప్రదర్శన కనబరిచి స్వర్ణ పతకాలు సాధించడం దేశ ప్రజలందరికీ ఆనందాన్ని కలిగించిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వారి విజయాలు భారత క్రీడారంగ ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాయని అన్నారు. మహిళా బాక్సర్ల క్రీడాస్ఫూర్తి యువ క్రీడాకారులకు ఆదర్శంగా నిలుస్తుందని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. పట్టుదల, లక్ష్యసాధనతో ముందుకు సాగితే అంతర్జాతీయ స్థాయిలో విజయాలు సాధించడం సాధ్యమేనని వారి ప్రస్థానం నిరూపించిందన్నారు.

భవిష్యత్తులో కూడా ఇదే జోష్‌తో మరిన్ని అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని దేశానికి మరిన్ని పతకాలు అందించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. ప్రపంచ వేదికపై భారత కీర్తి ప్రతిష్ఠలను మరింత ఇనుమడింపజేయాలని శుభాకాంక్షలు తెలిపారు. కామన్వెల్త్ క్రీడల్లో భారత క్రీడాకారులు వరుస విజయాలు నమోదు చేస్తుండటం దేశ క్రీడారంగానికి శుభపరిణామమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. క్రీడాకారులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తుందని ఆయన స్పష్టం చేశారు.

# అఖిలకు హరీశ్‌రావు అండ

(మొదటి పేజీ తరువాయి)

కాకూడదన్నారు. విద్యాభ్యాసంలో వెనుకబడిన వారికి సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. అఖిల విద్యాభ్యాసానికి అండగా నిలిచిన మెరిడియన్ విద్యాసంస్థ యాజమాన్యాన్ని హరీశ్‌రావు అభినందించారు. సామాజిక బాధ్యతతో పేద విద్యార్థులకు చేయూతనందిస్తున్న విద్యాసంస్థలు మరెన్నో ముందుకు రావాలని ఆకాంక్షించారు. ఈ సహాయంతో అఖిల తన వైద్య విద్య లక్ష్యాన్ని సాధించి సమాజానికి సేవ చేసే వైద్యురాలిగా ఎదగాలని హరీశ్‌రావు ఆకాంక్షించారు. అయితే ఈ వివరాలు బీఆర్ఎస్ పార్టీ విడుదల చేసిన ప్రకటన ఆధారంగా వెల్లడయ్యాయి.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# వ్యవసాయం-పశుపోషణపై ఎమ్మెల్యే మేఘూరెడ్డి ప్రత్యేక దృష్టి

**పెద్దమందడి,ఆగస్టు02(తెలంగాణ ముచ్చట్లు):** వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘూరెడ్డి వ్యవసాయం, పశుపోషణపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. ఒకవైపు ఎమ్మెల్యేగా సమర్థవంతమైన పాలన అందిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం, నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారిస్తూనే.. మరోవైపు వ్యవసాయ రంగం, పశుసంరక్షణకు కూడా సమయం కేటాయిస్తున్నారు.ఆదివారం తన వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే మేఘూరెడ్డి అక్కడ చేపడుతున్న వివిధ వ్యవసాయ కార్యకలాపాలను పరిశీలించారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించే దిశగా ఆయిల్‌పామ్ సాగు చేపట్టేందుకు ఏర్పాటు చేయనున్న పొలాన్ని పరిశీలించారు. భూసార పరిస్థితులు, ఆయిల్‌పామ్ సాగుకు ఉన్న అనుకూలత, చేపట్టాల్సిన ఏర్పాట్లపై సిబ్బందితో చర్చించారు.అనంతరం తాను ఎంతో ప్రేమగా పెంచుకుంటున్న ఆవుల వద్దకు వెళ్లి స్వయంగా అరటిపండ్లు తినిపించారు. పశువుల ఆరోగ్య పరిస్థితి, వాటికి అందిస్తున్న



పోషకాహారం, సంరక్షణ విధానాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.పశువుల ఆరోగ్యం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని ఎమ్మెల్యే సూచించారు. సమయానికి మేత, పోషకాహారం, తాగునీరు అందేలా చూడడంతో పాటు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. వ్యవసాయ క్షేత్రంలో జరుగుతున్న ప్రతి పనిని జాగ్రత్తగా పర్యవేక్షిస్తూ, పశువుల సంరక్షణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు.






# జర్నలిస్టుల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటా: ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట/ఇల్లంతకుంట ఆగస్టు 02 (తెలంగాణ ముచ్చట్లు):** జర్నలిస్టుల సంక్షేమానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) కరీంనగర్ జిల్లా శాఖ కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశం హుజూరాబాద్‌లోని మధువని గార్డెన్స్‌లో ఆదివారం నిర్వహించగా, ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో తాను ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో హుజూరాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లంతకుంట మండలాలతో పాటు కమలాపూర్ ప్రాంతానికి చెందిన జర్నలిస్టులకు ఇళ్ల పట్టా భూములు మంజూరు చేయించామని గుర్తు చేశారు.

హుజూరాబాద్‌లో జర్నలిస్టులకు కేటాయించిన భూములపై కొందరు కాంగ్రెస్ నాయకులు కోర్టును ఆశ్రయించడం వల్ల అడ్డంకులు ఏర్పడ్డాయని ఆరోపించారు. ఆ భూములను తిరిగి జర్నలిస్టులకు అందించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు అవసరమైనంత వరకు పోరాటం చేస్తానని స్పష్టం చేశారు. కొంతమంది జర్నలిస్టులకు పెండింగ్‌లో ఉన్న ఇన్సూరెన్స్ సాయాన్ని తానే స్వయంగా అందిస్తానని హామీ ఇచ్చారు. విలేకరులకు ఎలాంటి అవసరం వచ్చినా అందుబాటులో ఉంటానని, వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్నారని కొనియాడిన ఎమ్మెల్యే, వారి సంక్షేమం కోసం తన సహకారం ఎల్లప్పుడూ కొనసాగుతుందని పేర్కొన్నారు.

# పార్టీ విస్తరణపై తెలంగాణ రక్షణ సేన దృష్టి

**ఇల్లంతకుంట, ఆగస్టు 02 (తెలంగాణ ముచ్చట్లు):** కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గంలో తెలంగాణ రక్షణ సేన పార్టీని గ్రామస్థాయి వరకు బలోపేతం చేసే దిశగా పార్టీ నాయకత్వం కార్యాచరణను ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా ఇల్లంతకుంట మండలంలో ఏర్పాటు చేయనున్న తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి సంబంధించి ఆదివారం పార్టీ నాయకులు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా



నాయకులు మాట్లాడుతూ, నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీని మరింత విస్తరించి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడటమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. యువతను, ప్రజలను పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షిస్తూ గ్రామాల వారీగా సంస్థాగత బలోపేతానికి చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. త్వరలోనే ఇల్లంతకుంటలో పార్టీ జెండా ఆవిష్కరణను ఘనంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

స్థల పరిశీలన కార్యక్రమంలో హుజూరాబాద్ మండల నాయకులు పొన్నం శిరీష, దీటి రమేష్, బండ అశోక్, జమ్మికుంట నాయకుడు అంబాల హరీష్, ఇల్లంతకుంట మండల నాయకులు జంపాల రితేష్, గుండారపు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమందడి శివాలయానికి పునర్వైభవం

**పెద్దమందడి,ఆగస్టు02(తెలంగాణ ముచ్చట్లు):** వనపర్తి జిల్లా పెద్దమందడి గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో ఉన్న శివాలయానికి పునర్వైభవం తీసుకొచ్చే దిశగా పునర్నిర్మాణ పనులు చేపడుతున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు పల్లె సత్యనారాయణ తెలిపారు. శివాలయ పునర్నిర్మాణానికి దాదాపు రూ.60 లక్షల వ్యయం అవుతుందని అంచనా వేసినట్లు పేర్కొన్నారు. భక్తులు, దాతలు, గ్రామ ప్రజలు అందించే విరాళాలు, సహకారంతో శివాలయ నిర్మాణ పనులను చేపడతామని తెలిపారు.శివాలయ ప్రాచీన వైభవం, ఆధ్యాత్మిక విశిష్టతను కాపాడుతూ సంప్రదాయ ఆలయ నిర్మాణ శైలికి అనుగుణంగా రాతితో పునరుద్ధరణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఆలయాన్ని మరింత సుందరంగా, భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించేలా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.శివాలయ పునర్నిర్మాణం మహత్తర పుణ్యకార్యమని, ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామ ప్రజలు, దాతలు తమవంతు విరాళాలు, సహాయ సహకారాలు అందించి భాగస్వాములు కావాలని పల్లె సత్యనారాయణ కోరారు. అందరి సహకారంతో పునర్నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి శివాలయానికి పూర్వవైభవం తీసుకురావడమే లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# వీణవంక జూనియర్ కళాశాలకు ఎం. కుమార్ సారథ్యం



**వీణవంక, ఆగస్టు 2 (తెలంగాణ ముచ్చట్లు):** కరీంనగర్ జిల్లా వీణవంక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అదనపు బాధ్యతల ప్రిన్సిపల్‌గా జమ్మికుంట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎం. కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎం. కుమార్ మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు ఆగస్టు 15 వరకు అవకాశం ఉన్నందున అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకుల ఆధ్వర్యంలో నాణ్యమైన విద్యాబోధనతో పాటు విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా పాఠ్యబోధన, పరీక్షల సన్నద్ధత, కెరీర్ మార్గదర్శకత్వంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరి ఉన్నత విద్యకు బాటలు వేసుకోవాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ఆయన పిలుపునిచ్చారు.

# భూ వివాదం ఉద్రిక్తం.. దంపతులపై దాడి జరిగిందని ఆరోపణ



**వీణవంక, ఆగస్టు 2 (తెలంగాణ ముచ్చట్లు):** కరీంనగర్ జిల్లా వీణవంక మండలం లాస్మక్కపల్లి గ్రామంలో భూ వివాదం ఉద్రిక్తతకు దారితీసిన ఘటన శనివారం చోటుచేసుకుంది. గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ తనపై, తన భార్య గెల్లు రజితపై దాడి చేశారని అదే గ్రామానికి చెందిన గెల్లు శ్రీనివాస్ ఆరోపించారు.

గెల్లు శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. తాము సాగు చేస్తున్న భూమిని ఇటీవల దున్నకుండా అడ్డుకోవడంతో వీణవంక పోలీసులను ఆశ్రయించామని, అనంతరం న్యాయస్థానం నుంచి ఇంజక్షన్ ఆర్డర్ పొందిన తర్వాత సంబంధిత వారికి నోటీసులు జారీ అయ్యాయని చెప్పారు. అనంతరం పొలానికి వెళ్లి దున్నే ప్రయత్నం చేయగా ఇరువర్గాల మధ్య వాగ్వాదం జరిగి ఘర్షణకు దారితీసిందన్నారు. ఈ క్రమంలో తనపై దాడి జరుగుతుండగా అడ్డుకునేందుకు వచ్చిన తన భార్య గెల్లు రజితను తోసివేయడంతో ఆమె కాలుకు గాయమైందని ఆరోపించారు. వెంటనే వీణవంక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, చికిత్స కోసం హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని తెలిపారు.

గత కొన్ని సంవత్సరాలుగా తాము ఆ భూమిని సాగు చేసుకుంటున్నప్పటికీ కావాలనే ఇబ్బందులకు గురిచేస్తున్నారని గెల్లు శ్రీనివాస్ దంపతులు ఆరోపించారు. చట్టాన్ని గౌరవిస్తూ న్యాయపరమైన మార్గంలో వెళ్తున్న తమకు పోలీసులు రక్షణ కల్పించి, నిష్పాక్షికంగా విచారణ జరిపి న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. కాగా, ఈ ఘటనపై మరో పక్షం స్పందన తెలియాల్సి ఉంది. పోలీసులు ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టినట్లు సమాచారం.

# ఆగస్టు 10 జైల్ భరోను జయప్రదం చేయాలి: సీఐటీయూ




**జమ్మికుంట టౌన్ ఆగస్టు 02 (తెలంగాణ ముచ్చట్లు):** ఆగస్టు 10న నిర్వహించనున్న దేశవ్యాప్త జైల్ భరో కార్యక్రమాన్ని కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ పిలుపునిచ్చారు. ఆదివారం సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతు డిస్కంను రద్దు చేయాలని, నాలుగు లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలని, విదేశీ దేశాలతో కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలని ప్రధాన డిమాండ్లతో దేశవ్యాప్తంగా జైల్ భరో కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం దేశభక్తి పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తూ, కార్పొరేట్ సంస్థలకు ప్రాధాన్యం కల్పిస్తోందని విమర్శించారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల వల్ల భారత రైతాంగం తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని, అలాగే నాలుగు లేబర్ కోడ్‌ల అమలుతో కార్మికుల హక్కులు దెబ్బతింటున్నాయని ఆరోపించారు. ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించి, రాష్ట్రాలపై అదనపు భారం మోపడం ద్వారా కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే ప్రయత్నం చేస్తోందని అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలపై గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం చేపట్టి ప్రజలను చైతన్యపరుస్తామని, ప్రభుత్వం విధానాలను మార్చుకోకపోతే అన్ని వర్గాల ప్రజలను ఐక్యం చేసి పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ జక్కుల రమేష్ యాదవ్, మండల నాయకులు కన్నం సదానందం, గడ్డం శోభన్, ఇల్లందుల సమ్మయ్య, పోచయ్య, కిరణ్, సంతోష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# హుజురాబాద్ సభలో రావుల వేణుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కితాబు

- **"నుదిటి సింధూరమే వేణు ప్రత్యేక గుర్తింపు.. ప్రతి హిందువు సంప్రదాయాలను గౌరవించాలి"**



**హుజురాబాద్,ఆగష్టు 2(తెలంగాణ ముచ్చట్లు ):** హుజురాబాద్ పట్టణానికి చెందిన భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకుడు, కట్టర్ కాషాయవాది రావుల వేణును కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. ఇటీవల హుజురాబాద్‌కు విచ్చేసిన కేంద్ర మంత్రికి రావుల వేణు ఘన స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో బండి సంజయ్ రావుల వేణు గురించి ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ ప్రశంసలు కురిపించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, రావుల వేణు ఎల్లప్పుడూ నుదిటిపై సింధూరం ధరించి హైందవ సంప్రదాయాల పట్ల తన అంకితభావాన్ని చాటుకుంటున్నారని పేర్కొన్నారు. "వేణు నుదిటిపై సింధూరం ఉంటేనే వెంటనే గుర్తుపట్టగలుగుతాం. అదే ఆయనకు ప్రత్యేక గుర్తింపుగా మారింది. సింధూరం లేకపోతే ఆయన ముఖంలో ఏదో వెలితి కనిపించినట్లు అనిపిస్తుంది" అంటూ సరదాగా వ్యాఖ్యానించారు. సభలో ఈ వ్యాఖ్యలకు కార్యకర్తలు ఘన చప్పట్లతో స్పందించారు.

రావుల వేణు వంటి సిద్ధాంత నిబద్ధత కలిగిన కార్యకర్తలు భారతీయ జనతా పార్టీకి బలమని కేంద్ర మంత్రి అన్నారు. వ్యక్తిగత జీవితంలోనూ, సామాజిక కార్యక్రమాల్లోనూ హైందవ సంప్రదాయాలను ఆచరిస్తూ సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తున్నారని కొనియాడారు. ప్రతి కార్యకర్త రావుల వేణు వంటి క్రమశిక్షణ, నిబద్ధతను అలవర్చుకోవాలని సూచించారు.

హైందవ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ ప్రతి హిందువు బాధ్యత అని బండి సంజయ్ పేర్కొన్నారు. నుదిటిపై సింధూరం ధరించడం కేవలం ఒక ఆచారం మాత్రమే కాకుండా మన సంస్కృతి, విశ్వాసానికి ప్రతీక అని చెప్పారు. హిందువులందరూ తమ సంప్రదాయాలను గౌరవించి ఆచరించాలని పిలుపునిచ్చారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన ఈ వ్యాఖ్యలు సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రావుల వేణుపై ఆయన వ్యక్తం చేసిన ప్రశంసలు హుజురాబాద్ బీజేపీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపగా, స్థానిక రాజకీయ వర్గాల్లోనూ చర్చనీయాంశంగా మారాయి.

# పెద్దమందడి శివాలయానికి పునర్వైభవం



**పెద్దమందడి,ఆగస్టు02(తెలంగాణ ముచ్చట్లు):** వనపర్తి జిల్లా పెద్దమందడి గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో ఉన్న శివాలయానికి పునర్వైభవం తీసుకొచ్చే దిశగా పునర్నిర్మాణ పనులు చేపడుతున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు పల్లె సత్యనారాయణ తెలిపారు. శివాలయ పునర్నిర్మాణానికి దాదాపు రూ.60 లక్షల వ్యయం అవుతుందని అంచనా వేసినట్లు పేర్కొన్నారు. భక్తులు, దాతలు, గ్రామ ప్రజలు అందించే విరాళాలు, సహకారంతో శివాలయ నిర్మాణ పనులను చేపడతామని తెలిపారు. శివాలయ ప్రాచీన వైభవం, ఆధ్యాత్మిక విశిష్టతను కాపాడుతూ సంప్రదాయ ఆలయ నిర్మాణ శైలికి అనుగుణంగా రాతితో పునరుద్ధరణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఆలయాన్ని మరింత సుందరంగా, భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించేలా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.శివాలయ పునర్నిర్మాణం మహత్తర పుణ్యకార్యమని, ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామ ప్రజలు, దాతలు తమవంతు విరాళాలు, సహాయ సహకారాలు అందించి భాగస్వాములు కావాలని పల్లె సత్యనారాయణ కోరారు. అందరి సహకారంతో పునర్నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి శివాలయానికి పూర్వవైభవం తీసుకురావడమే లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# పరామర్శలతో ప్రజలకు అండగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

- **బాధిత కుటుంబాలకు ఓదార్పు – ప్రతి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా**

**హుజురాబాద్,ఆగష్టు 2(తెలంగాణ ముచ్చట్లు ):** హుజురాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పలు పరామర్శ కార్యక్రమాల్లో పాల్గొని బాధిత కుటుంబాలకు అండగా నిలిచారు. ఇటీవల వివిధ కారణాలతో కుటుంబ సభ్యులను కోల్పోయిన వారి ఇళ్లకు వెళ్లి మృతులకు నివాళులర్పించిన ఆయన, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాల పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, వారి బాధలో తాము భాగస్వాములమని పేర్కొన్నారు. కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, అవసరమైన ప్రతి విషయంలో తమ సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉండటం ప్రజాప్రతినిధి బాధ్యత అని, నియోజకవర్గ ప్రజల సుఖదుఃఖాల్లో ఎల్లప్పుడూ భాగస్వామిగా ఉంటానని ఆయన తెలిపారు.

ఎమ్మెల్యే రాకతో బాధిత కుటుంబ సభ్యులు భావోద్వేగానికి గురయ్యారు. స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, అభిమానులు పరామర్శ కార్యక్రమాల్లో పాల్గొని మృతులకు నివాళులర్పించారు.

నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో వరుసగా పరామర్శ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మానవీయ కోణాన్ని పలువురు అభినందించారు.



# స్నేహ బంధానికి ప్రపంచం వందనం

- **మిత్రులే నిజమైన సంపద అంటూ శుభాకాంక్షల వెల్లువ**

**హుజురాబాద్ , ఆగస్టు 2(తెలంగాణ ముచ్చట్లు ):** ప్రపంచ స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం బోర్నాపల్లి గ్రామంలో స్నేహ బంధాల సందడి నెలకొంది. బోర్నాపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు గంట శ్రీనివాస్ తన స్నేహితులతో కలిసి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ కష్టసుఖాలు, బాధ్యతలు, జీవిత అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా స్నేహితుల మధ్య ఆప్యాయత, అనుబంధం, ఆత్మీయత ప్రతిఫలించింది.

చిన్నారుల నుంచి యువత, ఉద్యోగులు, వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ప్రత్యేక స్థానం సంపాదించిన స్నేహితులను గుర్తు చేసుకుంటూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఫోన్ కాల్స్, వీడియో కాల్స్, సామాజిక మాధ్యమాలు, ప్రత్యక్ష సమావేశాల ద్వారా స్నేహ బంధాలను మరింత బలపరిచారు. స్నేహం అనేది కేవలం పరిచయం మాత్రమే కాదని, నమ్మకం, ప్రేమ, ఆప్యాయత, పరస్పర గౌరవంతో నిర్మితమయ్యే జీవితాంతం నిలిచే అనుబంధమని పలువురు అభిప్రాయపడ్డారు. కుటుంబ సభ్యుల తర్వాత కష్టసుఖాల్లో అండగా నిలిచేది నిజమైన స్నేహితుడేనని పేర్కొన్నారు.

ప్రపంచ స్నేహితుల దినోత్సవం సందర్భంగా పలు విద్యాసంస్థలు, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాయి. విద్యార్థులు ఒకరికొకరు ఫ్రెండ్‌షిప్ బ్యాండ్లు కట్టుకుని శుభాకాంక్షలు చెప్పుకోగా, మరికొన్ని చోట్ల మొక్కలు నాటడం, రక్తదాన శిబిరాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించి స్నేహానికి సామాజిక బాధ్యతను జోడించారు.

సామాజిక మాధ్యమాల్లో ఫ్రెండ్‌షిప్ డే సందేశాలు, ఫొటోలు, వీడియోలు విస్తృతంగా వైరల్ అయ్యాయి. చిన్ననాటి స్నేహితులతో గడిపిన మధుర జ్ఞాపకాలను పంచుకుంటూ వేలాది మంది భావోద్వేగ పోస్టులు చేశారు. "స్నేహితుడు అంటే అవసరంలో అండగా నిలిచే మనిషి", "స్నేహమే జీవితాంతం నిలిచే నమ్మకం" వంటి సందేశాలు నెటిజన్లను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా గంట శ్రీనివాస్ మాట్లాడుతూ, స్నేహితులు కేవలం శుభాకాంక్షలకే పరిమితం కాకుండా సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లోనూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. స్నేహితులతో కలిసి మొక్కలు నాటడం, రక్తదాన శిబిరాలు నిర్వహించడం, అనాథ పిల్లల విద్యకు తోడ్పాటు అందించడం, వృద్ధుల సంక్షేమం కోసం సేవా కార్యక్రమాలు చేపట్టడం ద్వారా సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు.

ప్రపంచ స్నేహితుల దినోత్సవం సందర్భంగా "మిత్రులే నిజమైన సంపద", "స్నేహమే జీవితానికి బలం" అనే సందేశాలు ప్రతి ఒక్కరి హృదయాలను తాకగా, స్వార్థం లేని స్నేహ బంధాలే సమాజాన్ని మరింత బలంగా నిలబెడతాయని పలువురు అభిప్రాయపడ్డారు.





# వేంసూరు టోల్‌ప్లాజా వద్ద ఘోర ప్రమాదం

- **మంటల్లో చిక్కుకున్న ఉల్లిపాయల వ్యాన్.**
- **లారీని ఢీకొని అగ్నికి ఆహుతి.**
- **ఇద్దరికి తీవ్ర కాలిన గాయాలు.**
- **సత్వర వైద్యసేవలతో ప్రాణాలు కాపాడిన 108 సిబ్బంది.**

**వేంసూరు, ఆగస్టు 2 (తెలంగాణ ముచ్చట్లు):**వేంసూరు గ్రీన్‌ఫీల్డ్ టోల్‌ప్లాజా సమీపంలో ఆదివారం ఉదయం సుమారు 7.30 గంటల సమయంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఉల్లిపాయల లోడుతో వెళ్తున్న వ్యాన్ మంటల్లో చిక్కుకుంది. రాజమండ్రి నుంచి హైదరాబాద్‌కు ఉల్లిపాయల లోడుతో బయలుదేరిన వ్యాన్, అదే మార్గంలో ముందుగా వెళ్తున్న గ్రానైట్ లారీని వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఢీకొన్న ప్రభావంతో వ్యాన్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగి వాహనం అగ్నికి ఆహుతైంది. ఈ ప్రమాదంలో వ్యాన్‌లో ఉన్న ప్రేమ్‌కుమార్ (30), సుఖేష్ (25) లకు సుమారు 50 శాతం మేర తీవ్ర కాలిన గాయాలయ్యాయి. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే వేంసూరు 108 అంబులెన్స్ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ తేనేటి మురళీకృష్ణ, పైలెట్ కోండ్రు రవి గాయపడిన వారికి ఆక్సిజన్ అందిస్తూ, సెలైన్ ఎక్కించి, కాలిన గాయాలకు ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం ఫైర్ బ్లాంకెట్‌తో శరీర ఉష్ణోగ్రతను నియంత్రిస్తూ అత్యవసర వైద్యసేవలు అందించి, మెరుగైన చికిత్స కోసం సత్తుపల్లి ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సమయంలో సమయస్ఫూర్తితో స్పందించి బాధితుల ప్రాణాలు కాపాడేందుకు విశేష కృషి చేసిన వేంసూరు 108 సిబ్బందిని ప్రోగ్రాం మేనేజర్ షేక్ నజరుద్దీన్, ఖమ్మం జిల్లా 108 మేనేజర్ ఆలేటి ప్రణయ్‌కుమార్, వేంసూరు టోల్‌ప్లాజా సిబ్బంది, ప్రయాణికులు అభినందించారు.

# జర్నలిస్టులకు అండగా ఉంటా: ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

- **ఇళ్ల స్థలాలు, పెండింగ్ బీమాపై హామీ.. అవసరమైతే ఎంతవరకైనా పోరాడతానని స్పష్టం**

**హుజురాబాద్,ఆగష్టు 2(తెలంగాణ ముచ్చట్లు ):** జర్నలిస్టుల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. హుజురాబాద్‌లో జరిగిన టీయూడబ్ల్యూజే సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జర్నలిస్టులకు మంజూరైన ఇళ్ల స్థలాల విషయంలో కాంగ్రెస్ నాయకులు కోర్టులో కేసులు వేసి వాటిని అడ్డుకున్నారని మండిపడ్డారు. జర్నలిస్టులకు రావాల్సిన ఇళ్ల స్థలాలను తిరిగి ఇప్పించేందుకు ఎంతవరకైనా పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు.

అలాగే, జర్నలిస్టులకు పెండింగ్‌లో ఉన్న బీమా నగదును అవసరమైతే తన సొంత ఖర్చులతో చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ తన వంతు సహకారం అందిస్తానని, వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు





## జంగా రాఘవరెడ్డి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సద్దాం

**వేలేరు, ఆగస్టు 2 (తెలంగాణ ముచ్చట్లు):** తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ జంగా సుజాతమ్మ, రాఘవరెడ్డి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా వేలేరు మాజీ ఉపసర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు సద్దాం హుస్సేన్ హైదరాబాద్‌లోని మైహోమ్ అంకుర్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా జంగా రాఘవరెడ్డి దంపతులతో కలిసి కేక్ కట్ చేయించి, స్వీట్లు తినిపించి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్లు ఆనందంగా, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం దేవాలయ దర్శనం అనంతరం జంగా రాఘవరెడ్డి దంపతులు ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని, ప్రజల ఆశీస్సులతో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జంగా అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు పాల్గొని జంగా రాఘవరెడ్డి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## సీఐఎస్ఎఫ్ అధికారులకు ఉత్తమ ర్యాంకింగ్



**మనేసర్, ఆగస్టు 2 (తెలంగాణ ముచ్చట్లు):** సీఐఎస్ఎఫ్‌కు చెందిన ముగ్గురు అధికారులు నేషనల్ సెక్యూరిటీ గార్డ్ (ఎన్ఎస్జీ), మనేసర్‌లో నిర్వహించిన బేసిక్ బాంబ్ డిటెక్షన్ అండ్ డిస్పోజల్ స్క్వాడ్ (బిడిడిఎస్) కోర్సును విజయవంతంగా పూర్తి చేశారు. ఈ శిక్షణ ద్వారా బాంబుల గుర్తింపు, నిర్వీర్యీకరణ, పేలుడు ప్రమాదాలపై స్పందన సామర్థ్యం మరింత బలోపేతమైందని అధికారులు తెలిపారు. ఈ కోర్సులో ఏసీ అముధన్ ఎం. మొత్తం రెండో స్థానాన్ని సాధించారు. ముగ్గురు అధికారులూ అత్యుత్తమ గ్రేడింగ్ పొందడం సీఐఎస్ఎఫ్ వృత్తి నైపుణ్యం, శిక్షణా ప్రమాణాలు, కార్యాచరణ సామర్థ్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. దేశంలోని కీలక మౌలిక వసతులను రక్షించేందుకు ప్రత్యేక నైపుణ్యాలను పెంపొందించుకోవడంపై సీఐఎస్ఎఫ్ నిరంతరం దృష్టి సారిస్తోందని అధికారులు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించే సామర్థ్యం, భద్రతా వ్యవస్థలను మరింత పటిష్ఠం చేసే లక్ష్యంతో ఇలాంటి శిక్షణలు కీలకంగా నిలుస్తాయని వివరించారు. ఎన్ఎస్జీ నిర్వహించిన ఈ ప్రత్యేక శిక్షణలో బాంబ్ డిటెక్షన్, డిస్పోజల్, పేలుడు పరికరాలపై స్పందన వంటి అంశాల్లో అధికారులు ప్రాయోగిక నైపుణ్యాలు సాధించారు. అత్యంత క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండేలా ఈ కోర్సు రూపొందించినట్లు తెలిపారు. సీఐఎస్ఎఫ్ అధికారులు సాధించిన ఈ విజయాన్ని సంస్థ గర్వకారణంగా భావిస్తోంది. దేశ రక్షణ వ్యవస్థకు అవసరమైన ప్రత్యేక నైపుణ్యాలు, ప్రొఫెషనల్ ఎక్సలెన్స్‌ను పెంపొందించడంలో ఇది మరో మైలురాయిగా నిలిచిందని పేర్కొన్నారు. దేశ భద్రత, కీలక ప్రాజెక్టుల రక్షణలో సీఐఎస్ఎఫ్ పాత్ర మరింత బలపడేలా అధికారులు కొనసాగుతున్న శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని సంస్థ వెల్లడించింది.

## నేరడలో ఘనంగా శ్రీ గుర్జు మైసమ్మ తల్లి బోనాలు

**ఖమ్మం బ్యూరో, ఆగస్టు 2(తెలంగాణ ముచ్చట్లు):** చింతకాని మండలం నేరడ గ్రామంలో శ్రీ గుర్జు మైసమ్మ తల్లి బోనాల కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంప్రదాయబద్ధంగా బోనాలు తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.బోనాల కార్యక్రమంతో గ్రామంలో భక్తి వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ దూసరి గోపాలరావు, షేక్ దస్తగిరి, మట్టా రవి, కాటిరాల మహేష్, కేతిబోయిన పుల్లయ్య, మట్టా నరేష్, బండి నాగేష్, గన్నారపు అప్పారావు, పులిపాటి వెంకన్న, పగిళ్లపల్లి శంకర్, పగిళ్లపల్లి ఉప్పలయ్య, తాటికొండ పుల్లాచారి, పులిపాటి ఉపేంద్ర, అన్నపురెడ్డి పుల్లయ్య, దెయ్యాల సాయి, పులిపాటి భద్రయ్య,పగిళ్లపల్లి రాములు,మట్టా విధిబాబు,కోట చిన్నబచ్చులు, కోట వీరయ్య షేక్ పఠాన్ సొందు షేక్ చిమ్మపూడి సొందు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే అందుబాటులోకి





- **రూ.3,573 కోట్లతో 165 కి.మీ. హైటెక్ రహదారి పూర్తి.**
- **మంత్రి తుమ్మల స్వయంగా ప్రయాణించి పరిశీలన.**
- **హైదరాబాద్–ఉత్తరాంధ్ర మధ్య ప్రయాణ సమయానికి భారీ తగ్గింపు.**
- **రైతులు, స్థానికులకు ఉపాధి.. రవాణాకు కొత్త ఊతం.**

**సత్తుపల్లి, ఆగస్టు 2 (తెలంగాణ ముచ్చట్లు):** తెలుగు రాష్ట్రాల ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఖమ్మం-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే రాకపోకలకు సిద్ధమైంది. కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఆమోదంతో రూ.3,573 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ యాక్సెస్ కంట్రోల్డ్ హైవేపై అధికారులు ఆగస్టు 1 నుంచి వాహనాల రాకపోకలకు అనుమతించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం స్వయంగా హైవేపై ప్రయాణించి పరిస్థితులను పరిశీలించారు. తెలంగాణలో రోడ్లు, భవనాల శాఖ మంత్రిగా పనిచేసిన సమయంలోనే ఈ ప్రాజెక్టుకు రూపురేఖలు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించిన తుమ్మల, 2017 నుంచే దీనిపై ప్రత్యేక దృష్టి సారించారు. కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో పలుమార్లు చర్చలు జరిపి ప్రాజెక్టుకు ఆమోదం తీసుకురావడంతో పాటు, అప్పటి కేంద్ర రహదారుల శాఖ కార్యదర్శి గిరిధర్ (ఐఏఎస్) సహకారంతో డీపీఆర్ సిద్ధం చేయించారు. అనంతరం 2018 నాటికే భూసేకరణ పూర్తిచేయించి, టెండర్ల ప్రక్రియ నుంచి నిర్మాణం పూర్తయ్యే వరకు ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ధ్వంసలాపురం, కల్లూరు, వేంసూరు ప్రాంతాల్లో అదనపు ఎగ్జిట్ పాయింట్ల కోసం ప్రత్యేకంగా కృషి చేసి మంజూరు చేయించారు. దీంతో ఆయా ప్రాంతాల ప్రజలు, రైతులకు హైవే ప్రయోజనాలు మరింత చేరువయ్యాయి. స్థానికులు మంత్రి తుమ్మల కృషిని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. భారత్‌మాల ఎకనామిక్ కారిడార్‌లో భాగంగా నిర్మించిన ఈ హైవే ఖమ్మం జిల్లా తల్లంపాడు నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని దేవరపల్లి వరకు 165 కిలోమీటర్ల మేర విస్తరించింది. ఇందులో తెలంగాణలో 90 కి.మీ., ఆంధ్రప్రదేశ్‌లో 75 కి.మీ. ఉన్నాయి. ఈ రహదారి అందుబాటులోకి రావడంతో హైదరాబాద్ నుంచి రాజమండ్రి, విశాఖపట్నం, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు విజయవాడ మీదుగా వెళ్లాల్సిన అవసరం తగ్గింది. దాదాపు 56 కిలోమీటర్ల దూరం ఆదా కావడంతో పాటు, సూర్యాపేట నుంచి రాజమండ్రికి చేరుకునే ప్రయాణ సమయం నాలుగు నుంచి ఆరు గంటల నుంచి రెండున్నర గంటలకు తగ్గనుంది. ఉత్తరాంధ్రతో పాటు పశ్చిమ బెంగాల్ దిశగా కూడా రవాణా అనుసంధానం మరింత మెరుగుపడనుంది. తెలుగు రాష్ట్రాల్లోనే తొలి యాక్సెస్ కంట్రోల్డ్ గ్రీన్‌ఫీల్డ్ హైవేగా రూపొందిన ఈ రహదారిపై నిర్ణీత ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల ద్వారానే వాహనాలకు అనుమతి ఉంటుంది. ప్రయాణించిన దూరానికి అనుగుణంగా టోల్ వసూలు చేసే క్లోజ్డ్ టోలింగ్ విధానం అమల్లోకి వచ్చింది. భద్రత కోసం అడ్వాన్స్‌డ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టం, ప్రతి రెండు కిలోమీటర్లకు 360 డిగ్రీల సీసీ కెమెరాలు, సోలార్ లైట్లు, ప్రతి ఐదు కిలోమీటర్లకు ఎమర్జెన్సీ ఓపెనింగ్‌లు ఏర్పాటు చేశారు. ఏఐ ఆధారిత కెమెరాల ద్వారా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి నేరుగా చలాన్లు జారీ చేయనున్నారు. ప్రతి 50 కిలోమీటర్లకు హోటళ్లు, పెట్రోల్ బంకులు, వాష్‌రూమ్‌లు ఏర్పాటు చేశారు. పచ్చని పంట పొలాల మధ్యగా సాగే ఈ హైవే రైతులు, స్థానికులకు కూడా వరంగా మారనుంది. వ్యవసాయ ఉత్పత్తుల రవాణా సులభతరం కావడంతో పాటు ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. హైవే వెంట పారిశ్రామిక, వాణిజ్య కార్యకలాపాలు విస్తరించే అవకాశాలు ఉన్నాయని పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, దశాబ్దకాలంగా ఈ ప్రాజెక్టు కోసం చేసిన కృషి ఫలించిందన్నారు. తాను ప్రారంభించిన అభివృద్ధి కార్యక్రమాలు ఒక్కొక్కటిగా ప్రజలకు అందుబాటులోకి వస్తుండటం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ హైవే కేవలం ఒక రహదారి మాత్రమే కాదని, తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య ఆర్థిక, రవాణా సంబంధాలను మరింత బలోపేతం చేసే అభివృద్ధి వారధిగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# సమ సమాజమే మా లక్ష్యం... సామాజిక న్యాయమే మా పోరాటం

- **ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా ఇంచార్జి ఏపూరి వెంకటేశ్వర్ రావు మాదిగ**



**ఎల్కతుర్తి, ఆగస్టు 2 ( తెలంగాణ ముచ్చట్లు):** మత దురహంకారం, కుల వివక్షత, సామాజిక అసమానతలు లేని సమ సమాజ నిర్మాణమే తమ లక్ష్యమని, సామాజిక న్యాయ సాధనే ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రధాన పోరాటమని ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా ఇంచార్జి ఏపూరి వెంకటేశ్వర్ రావు మాదిగ అన్నారు. ప్రజా సమస్యలను గుర్తించి గ్రామ స్థాయి నుంచి బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించడంతో పాటు మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఆదివారం ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఎల్కతుర్తి మండల ఇంచార్జి అడ్డూరి అనిల్ మాదిగ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, అనుబంధ విభాగాల జిల్లా విస్తృత స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా ఇంచార్జి ఏపూరి వెంకటేశ్వర్ రావు మాదిగ, జిల్లా కోఇంచార్జి తడుగుల విజయ్ మాదిగ, ఎంఎస్పీ మాజీ జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ మాట్లాడుతూ, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మూడు దశాబ్దాలుగా సాగిన రాజీలేని ఉద్యమ ఫలితంగానే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని పేర్కొన్నారు. మాదిగలతో పాటు పేద, అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం ఎమ్మార్పీఎస్ చేపట్టిన ఉద్యమాలు సామాజిక న్యాయ సాధనలో కీలక పాత్ర పోషించాయని తెలిపారు. దేశంలో ఇప్పటికీ కొనసాగుతున్న కుల వివక్ష కారణంగా అణగారిన వర్గాలు సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్నాయని పేర్కొంటూ, ప్రజల్లో రాజకీయ చైతన్యం పెంపొందించి గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమాలు నిర్మించాలని సూచించారు.

అలాగే ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, అనుబంధ విభాగాల కమిటీలను గ్రామ, మండల, జిల్లా స్థాయిలో పునర్వ్యవస్థీకరించి సంస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు, యువతను ఉద్యమంలో భాగస్వామ్యం చేసి క్షేత్రస్థాయిలో బలమైన నాయకత్వాన్ని తీర్చిదిద్దాలని, మహనీయుల ఆశయాల సాధన, పీడిత వర్గాల విముక్తి, సామాజిక న్యాయం కోసం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సూచించిన ఉద్యమ కార్యాచరణను విజయవంతం చేయాలని ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు బొంకూరి వంశీ మాదిగ, ఎల్తూరి సురేష్ మాదిగ, బొంకూరి కార్తీక్ మాదిగ, మేకల రవీందర్ మాదిగ, అంబాల సంపత్ మాదిగ, మారుపాక రవీందర్ మాదిగ, అడ్డూరి నవీన్ మాదిగ, అడ్డూరి ప్రశాంత్ మాదిగ, గ్రామ శాఖ అధ్యక్షులు అడ్డూరి శ్రీకాంత్ మాదిగ, గంగారపు రాజ్ మాదిగ, ఆరెపల్లి శ్రీనివాస్ మాదిగ, ఎర్రోళ్ల అనిల్ మాదిగ, రాజ్ కొమురయ్య మాదిగ, శనిగరపు వంశీ మాదిగతో పాటు వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సమావేశాన్ని విజయవంతం చేసిన అన్ని గ్రామాల ఎమ్మార్పీఎస్ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులకు ఎమ్మార్పీఎస్ ఎల్కతుర్తి మండల ఇంచార్జి అడ్డూరి అనిల్ మాదిగ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.





తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# వెల్లుల్లి కారం... వర్షాకాలంలో రుచితో పాటు ఆరోగ్య ప్రయోజనాలు

- **రోగనిరోధక శక్తికి కొంత తోడ్పాటు**
- **మితంగా తీసుకోవాలని నిపుణుల సూచన**



వర్షాకాలంలో వేడి వేడి అన్నంలో వెల్లుల్లి కారం కలుపుకుని తినడం చాలా మందికి ఇష్టమైన అలవాటు. ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాల్లో ఈ వంటకం ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. రుచిని పెంచడమే కాకుండా ఆరోగ్యానికి కూడా కొంత మేలు చేస్తుందని పెద్దలు చెబుతుంటారు. పోషకాహార నిపుణుల అభిప్రాయం ప్రకారం వెల్లుల్లిలో శరీరానికి ఉపయోగపడే కొన్ని సహజ సమ్మేళనాలు ఉన్నప్పటికీ, ఇది అన్ని రోగాలకు ఔషధమని భావించడం సరైంది కాదని చెబుతున్నారు.వెల్లుల్లిలో ఉండే అల్లిసిన్ అనే సహజ సమ్మేళనం యాంటీ ఆక్సిడెంట్, యాంటీ సూక్ష్మజీవి లక్షణాలు కలిగి ఉంటుంది. కొన్ని పరిశోధనల ప్రకారం ఇది రోగనిరోధక వ్యవస్థ పనితీరుకు కొంత మద్దతు ఇవ్వవచ్చు. వర్షాకాలంలో జలుబు, దగ్గు వంటి ఇన్‌ఫెక్షన్లు ఎక్కువగా వ్యాపించే సమయంలో సమతుల్య ఆహారంలో భాగంగా వెల్లుల్లిని తీసుకోవడం ఉపయోగకరంగా ఉండొచ్చని నిపుణులు చెబుతున్నారు. అయితే ఇది వ్యాధులను నివారిస్తుందని లేదా చికిత్స చేస్తుందని చెప్పడానికి తగిన ఆధారాలు లేవు.వెల్లుల్లి కారం సాధారణంగా వెల్లుల్లి, ఎండుమిర్చి, జీలకర్ర, ఉప్పు వంటి పదార్థాలతో తయారవుతుంది. వెల్లుల్లి జీర్ణక్రియకు కొంత మేలు చేయవచ్చని, ఆకలిని పెంచడంలో కూడా సహాయపడవచ్చని చెబుతున్నారు. అయితే కారం ఎక్కువగా ఉండటం వల్ల గ్యాస్ట్రిక్ సమస్యలు, గుండెల్లో మంట లేదా కడుపు అసౌకర్యం ఉన్నవారు పరిమితంగా తీసుకోవడం మంచిది. వర్షాకాలంలో ఆహారం త్వరగా పాడయ్యే అవకాశం ఉంటుంది. అందువల్ల వెల్లుల్లి కారాన్ని పరిశుభ్రంగా తయారు చేసి, పొడి చెంచాతో మాత్రమే తీసుకోవాలి. ఎక్కువ రోజులు నిల్వ ఉంచాలంటే గాలి చొరబడని పాత్రలో భద్రపరచడం మంచిది. తేమ చేరితే రుచి తగ్గడమే కాకుండా పాడయ్యే ప్రమాదం కూడా ఉంటుంది.రక్తం పలుచబడే మందులు వాడుతున్నవారు లేదా త్వరలో శస్త్రచికిత్స చేయించుకోబోయే వారు వెల్లుల్లిని అధిక మోతాదులో తీసుకునే ముందు వైద్యులను సంప్రదించడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే చిన్నపిల్లలకు ఎక్కువ కారం ఉన్న వెల్లుల్లి కారం ఇవ్వకుండా జాగ్రత్త పడాలి.వెల్లుల్లి కారం రుచికరమైన సంప్రదాయ వంటకమే కాకుండా పోషకాలు కూడా అందించే ఆహార పదార్థం. అయితే దీనిని ఔషధంగా కాకుండా సమతుల్య ఆహారంలో భాగంగా, మితంగా తీసుకోవడం ఉత్తమం. వర్షాకాలంలో పరిశుభ్రమైన ఆహారం, తగినంత నీరు, పండ్లు, కూరగాయలతో పాటు వెల్లుల్లిని కూడా పరిమితంగా తీసుకుంటే ఆరోగ్యానికి మేలు జరుగుతుందని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు.



# గ్లాసీ స్కిన్ సీక్రెట్ ఇదే!

మృదువుగా, తేమతో నిండిన, అద్దంలా మెరిసే చర్మాన్ని చాలామంది "గ్లాసీ స్కిన్"గా పిలుస్తారు. ఇటీవల కొరియన్ చర్మ సంరక్షణ విధానం ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందడంతో ఈ తరహా చర్మాన్ని పొందాలనే ఆసక్తి పెరిగింది. అయితే గ్లాసీ స్కిన్ అనేది ఒక్కరోజులో సాధించే ఫలితం కాదని, క్రమం తప్పకుండా సరైన చర్మ సంరక్షణ పాటించడం ద్వారానే సాధ్యమవుతుందని చర్మవ్యాధి నిపుణులు చెబుతున్నారు. చర్మాన్ని రోజుకు రెండుసార్లు సున్నితమైన క్లెన్సర్‌తో శుభ్రం చేసుకోవడం మొదటి అడుగు. వారానికి ఒకటి లేదా రెండు సార్లు మాత్రమే మృత కణాలను తొలగించే మృదువైన ఎక్స్‌ఫోలియేషన్ చేయడం వల్ల చర్మం తాజాగా కనిపిస్తుంది. అయితే ఎక్కువగా స్క్రబ్ చేయడం వల్ల చర్మం పొడిబారే ప్రమాదం ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. గ్లాసీ స్కిన్‌కు తేమ అత్యంత ముఖ్యమైనది. అందుకే చర్మానికి సరిపోయే మాయిశ్చరైజర్‌ను ప్రతిరోజూ ఉపయోగించాలి. హైలూరోనిక్ యాసిడ్, గ్లిసరిన్ వంటి పదార్థాలు ఉన్న ఉత్పత్తులు చర్మంలో తేమను నిల్వ ఉంచడంలో సహాయపడతాయి. రోజంతా తగినంత నీరు తాగడం కూడా చర్మ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. సూర్యరశ్మి వల్ల చర్మం దెబ్బతినకుండా ఉండేందుకు ప్రతిరోజూ సన్‌స్క్రీన్ ఉపయోగించడం అవసరం. అతినీలలోహిత కిరణాలు చర్మంపై మచ్చలు, ముడతలు, వర్ణం మారడం వంటి సమస్యలకు కారణమవుతాయి. అలాగే పండ్లు, కూరగాయలు, ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండే సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా చర్మానికి అవసరమైన పోషకాలు అందుతాయి. సరిపడా నిద్ర, ఒత్తిడిని తగ్గించడం, ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండటం కూడా చర్మ కాంతిని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయి. ప్రతి ఒక్కరి చర్మం ఒకేలా ఉండదనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. కొత్త చర్మ సంరక్షణ ఉత్పత్తులను ఉపయోగించే ముందు చిన్న భాగంలో పరీక్షించడం, సమస్యలు ఉంటే చర్మవ్యాధి నిపుణులను సంప్రదించడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.



# వర్షాకాలంలో బాధించే సమస్యలకు చిట్కాలు

వర్షా కాలంలో తేమ ఎక్కువగా ఉండటంతో పాటు వాతావరణంలో మార్పులు చోటుచేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు ఇబ్బంది పెడుతుంటాయి. జలుబు, దగ్గు, గొంతు నొప్పి, జీర్ణ సమస్యలు, చర్మ ఇన్‌ఫెక్షన్లు, పాదాల్లో ఫంగస్ వంటి సమస్యలు ఈ కాలంలో ఎక్కువగా కనిపిస్తాయి. అయితే కొన్ని సాధారణ జాగ్రత్తలు పాటించడం ద్వారా వీటిని చాలా వరకు నివారించవచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. వర్షంలో తడిసిన వెంటనే పొడి దుస్తులు ధరించడం, పాదాలను శుభ్రంగా కడిగి పూర్తిగా తుడుచుకోవడం చాలా ముఖ్యం. తేమ ఎక్కువసేపు ఉండటం వల్ల ఫంగల్ ఇన్‌ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉంటుంది. అలాగే గోళ్లను శుభ్రంగా ఉంచుకోవడం, గాలి ఆడే చెప్పులు లేదా పాదరక్షలు ఉపయోగించడం మంచిది.

వర్షా కాలంలో బయట ఆహారం, కలుషిత నీటి వల్ల జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అందువల్ల తాజాగా వండిన వేడి ఆహారం తీసుకోవడం, మరిగించిన లేదా సురక్షితమైన నీటినే తాగడం మంచిది. పండ్లు, ఆకుకూరలు, కూరగాయలను బాగా కడిగిన తర్వాత మాత్రమే ఉపయోగించాలని నిపుణులు సూచిస్తున్నారు. జలుబు, దగ్గు వంటి సమస్యలను తగ్గించుకోవడానికి వేడి ద్రవాలు, రసం, సూప్ వంటి ఆహారాలు తీసుకోవచ్చు. అలాగే సరిపడా నిద్ర, సమతుల్య ఆహారం, తగినంత నీరు తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి మెరుగుపడుతుంది. దోమల పెరుగుదలను అరికట్టేందుకు ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం కూడా అవసరం. వర్షా కాలంలో జ్వరం, తీవ్రమైన విరేచనాలు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, చర్మంపై తీవ్ర ఇన్‌ఫెక్షన్ వంటి లక్షణాలు కనిపిస్తే స్వయంగా మందులు వాడకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని నిపుణులు సూచిస్తున్నారు. పరిశుభ్రత, ఆరోగ్యకరమైన ఆహారం, వ్యక్తిగత సంరక్షణతో వర్షా కాల ఆరోగ్య సమస్యలను చాలా వరకు నివారించవచ్చని చెబుతున్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక
సోమవారం - 03 - ఆగస్టు 2026




# పూజా హెగ్డే పెళ్లి వార్తలు వైరల్..

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ పూజా హెగ్డే మరోసారి వార్తల్లో నిలిచారు. అయితే ఈసారి కొత్త సినిమా లేదా ఫోటోషూట్ వల్ల కాదు.. ఆమె పెళ్లికి సంబంధించిన వార్తలతో సామాజిక మాధ్యమాల్లో చర్చ మొదలైంది. త్వరలోనే పూజా హెగ్డే వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నారనే ప్రచారం సినీ వర్గాల్లో జోరుగా సాగుతోంది.

తాజా ప్రచారం ప్రకారం, పూజా హెగ్డే తన కుటుంబ సభ్యులు చూసిన సంబంధానికి అంగీకారం తెలిపినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇది ప్రేమ వివాహం కాకుండా పెద్దలు కుదిర్చిన వివాహమని కూడా ప్రచారం జరుగుతోంది. అయితే ఆమె చేసుకోబోయే వరుడు సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తినా, లేక వ్యాపార రంగానికి చెందినవారా అనే విషయంపై ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత లేదు.

ఈ వార్తలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నప్పటికీ, పూజా హెగ్డే లేదా ఆమె కుటుంబ సభ్యులు, అధికారిక ప్రతినిధులు ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. అందువల్ల ఈ ప్రచారాన్ని అధికారికంగా ధృవీకరించలేము. అధికారిక ప్రకటన వెలువడే వరకు ఈ వార్తలను ఊహాగానాలుగానే పరిగణించాల్సి ఉంటుంది.

ఇదిలా ఉండగా, పూజా హెగ్డే సినీ ప్రయాణం 2014లో నాగచైతన్య సరసన నటించిన 'ఒక లైలా కోసం' చిత్రంతో ప్రారంభమైంది. అనంతరం 'ముకుంద' చిత్రంలో నటించిన ఆమెకు, అల్లు అర్జున్‌తో చేసిన 'డీజే: దువ్వాడ జగన్నాథం' చిత్రం కెరీర్‌లో కీలక మలుపు తీసుకొచ్చింది.

తర్వాత ఎన్టీఆర్‌తో 'అరవింద సమేత వీర రాఘవ', మహేష్ బాబుతో 'మహర్షి', అల్లు అర్జున్‌తో 'అలా వైకుంఠపురములో' వంటి విజయవంతమైన చిత్రాలతో అగ్ర కథానాయికగా గుర్తింపు పొందారు. 'రంగస్థలం' చిత్రంలోని 'జిగేలు రాణి' ప్రత్యేక గీతంతో కూడా ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

ప్రస్తుతం పూజా హెగ్డే వరుస ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నారు. మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్‌తో 'శ్రీశ్రీ' చిత్రంలో నటిస్తుండగా, రాఘవ లారెన్స్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'కాంచన-4'లో కథానాయికగా కనిపించనున్నారు. అలాగే అల్లు అర్జున్ సరసన మరోసారి నటించే అవకాశముందని కూడా సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

గమనిక: పూజా హెగ్డే వివాహంపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. కాబట్టి ప్రస్తుతం ప్రచారంలో ఉన్న సమాచారం ఊహాగానాలుగానే పరిగణించాలి.



# సమంత కొత్త ఫొటో వైరల్..

స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు మరోసారి సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశంగా మారారు. అయితే, ప్రస్తుతం ప్రచారంలో ఉన్న వ్యక్తిగత జీవితానికి సంబంధించిన పలు అంశాలపై అధికారికంగా స్పష్టత లేని పరిస్థితిలో, తాజాగా దర్శకుడు రాజ్ నిడిమోరుతో కలిసి కనిపించిన ఓ ఫొటో అభిమానుల దృష్టిని ఆకర్షిస్తోంది.

ఇటీవల రాజ్ నిడిమోరు తన సామాజిక మాధ్యమ ఖాతాలో పంచుకున్న ఓ ఫొటోలో సమంత, రాజ్ ఇద్దరూ కారులో ప్రయాణిస్తున్నట్లు కనిపించారు. ఒకే రంగు దుస్తుల్లో కనిపించిన ఈ ఇద్దరూ కెమెరా వైపు సరదా హావభావాలతో పోజులివ్వగా, ఆ చిత్రానికి ఆయన "సామ్ బీయింగ్ సామ్" అనే శీర్షికను జత చేశారు.

ఈ ఫొటో వైరల్ కావడంతో అభిమానులు ఇద్దరి స్నేహం, అనుబంధంపై తమ అభిప్రాయాలను పంచుకుంటున్నారు. అయితే, సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ఊహాగానాలపై సమంత లేదా రాజ్ నిడిమోరు ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. అందువల్ల ప్రచారంలో ఉన్న వ్యక్తిగత విషయాలను ధృవీకరించడం సాధ్యం కాదు.

ఇదిలా ఉండగా, వృత్తిపరంగా సమంత, రాజ్ నిడిమోరు కలిసి పలు విజయవంతమైన ప్రాజెక్ట్‌లలో పనిచేశారు. 'ది ఫ్యామిలీ మ్యాన్', 'సిటాడెల్: హనీ బన్నీ', 'రక్త బ్రహ్మాండ్' వంటి ప్రాజెక్ట్‌లతో ఈ జోడీ మంచి గుర్తింపు పొందింది. తాజాగా 'మా ఇంటి బంగారం' చిత్రం కూడా ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది.

సమంత గతంలో ఇచ్చిన ఇంటర్వ్యూలలో జీవితంపై తన ఆశయాలు, భవిష్యత్ ప్రణాళికల గురించి మాట్లాడినప్పటికీ, ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో ప్రచారంలో ఉన్న వ్యక్తిగత అంశాలపై మాత్రం అధికారిక స్పష్టత ఇవ్వలేదు.

గమనిక: సమంత వ్యక్తిగత జీవితంపై ప్రస్తుతం ప్రచారంలో ఉన్న సమాచారం ఎక్కువగా సామాజిక మాధ్యమాల్లో వస్తున్న ఊహాగానాల ఆధారమే. అధికారిక ప్రకటన వెలువడే వరకు వాటిని నిజమని భావించకూడదు.



# 'రామాయణ'పై భారీ అంచనాలు..

బాలీవుడ్ దర్శకుడు నితీశ్ తివారీ తెరకెక్కిస్తున్న ప్రతిష్టాత్మక పౌరాణిక చిత్రం 'రామాయణ' దేశవ్యాప్తంగా సినీ అభిమానుల దృష్టిని ఆకర్షిస్తోంది. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రంలో రణబీర్ కపూర్ శ్రీరాముడిగా, సాయి పల్లవి సీతగా, యశ్ రావణుడిగా నటిస్తుండగా, సన్నీ డియోల్ హనుమంతుడి పాత్రలో, రవి దూబె లక్ష్మణుడి పాత్రలో కనిపించనున్నారు.

ఇటీవల విడుదలైన ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించినప్పటికీ, సామాజిక మాధ్యమాల్లో కొన్ని అంశాలపై చర్చ కూడా కొనసాగుతోంది. ముఖ్యంగా కొన్ని విజువల్ ఎఫెక్ట్స్, కాంతి విన్యాసాలకు సంబంధించిన సన్నివేశాలపై నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. మరికొందరు మాత్రం చిత్ర బృందం తుది రూపంలో మరింత మెరుగులు దిద్దుతుందని అభిప్రాయపడుతున్నారు. అదేవిధంగా, సినిమాలోని కొన్ని పాత్రల వస్త్రధారణపై కూడా సామాజిక మాధ్యమాల్లో చర్చ జరుగుతోంది. అయితే ఈ అంశాలపై చిత్ర బృందం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక స్పందన వెలువడలేదు.

మరోవైపు, ట్రైలర్‌లోని విజువల్ వైభవం, నటీనటుల ఎంపిక, నేపథ్య సంగీతం, యుద్ధ సన్నివేశాలను పలువురు సినీ అభిమానులు ప్రశంసిస్తున్నారు. చిత్రానికి సంబంధించిన ప్రతి అప్‌డేట్ దేశవ్యాప్తంగా విస్తృత చర్చకు దారితీస్తోంది. భారీ అంచనాల నడుమ రూపొందుతున్న 'రామాయణ' విడుదల తర్వాత ప్రేక్షకులను ఎంత మేర ఆకట్టుకుంటుందో చూడాల్సి ఉంది.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్: బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక





# యేసు తిరు హృదయ స్వరూపాన్ని ఆవిష్కరించిన బిషప్ విజయపాల్

**ధర్మసాగర్, ఆగస్టు 2 (తెలంగాణ ముచ్చట్లు):** ధర్మసాగర్ మండలం తాటికాయల గ్రామంలోని ఫాతిమా మాత చర్చి ఆవరణలో మల్కాపూర్ విచారణ గురువు రామంచ శరత్ కుమార్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన యేసు తిరు హృదయ స్వరూపాన్ని ఆదివారం వరంగల్ బిషప్ దుగ్గింపుడి విజయపాల్ ఆవిష్కరించి, ప్రత్యేక ప్రార్థనల నడుమ ఆశీర్వదించారు.

ఈ సందర్భంగా బిషప్ విజయపాల్ మాట్లాడుతూ, యేసు తిరు హృదయం ప్రేమ, కరుణ, త్యాగం, క్షమాగుణాలకు ప్రతీక అని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం ప్రార్థనా జీవితాన్ని అలవర్చుకొని, క్రీస్తు బోధించిన ప్రేమ, సేవ, సోదరభావాన్ని ఆచరించాలని సూచించారు. ఈ తిరు హృదయ స్వరూపం గ్రామ ప్రజలకు ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించి, విశ్వాసాన్ని మరింత బలపరిచే ప్రార్థనా కేంద్రంగా నిలవాలని ఆకాంక్షించారు. మల్కాపూర్ విచారణ గురువు రామంచ శరత్ కుమార్ మాట్లాడుతూ, గ్రామ క్రైస్తవ విశ్వాసుల సహకారంతో ఈ తిరు హృదయ స్వరూప నిర్మాణం పూర్తయిందని, ఇది తరతరాలకు విశ్వాసం, ప్రార్థన, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచే పవిత్ర స్థలంగా మారుతుందని తెలిపారు. అనంతరం బిషప్ విజయపాల్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి తిరు హృదయ స్వరూపాన్ని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా గ్రామ క్రైస్తవ విశ్వాసులు బిషప్‌కు ఘన స్వాగతం పలికి ప్రత్యేక సన్మానం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఉపదేశి పట్ల శ్రీనివాస్, సంఘ పెద్దలు ఎర్ర యాదగిరి, ఎర్ర వెంకటస్వామి, బొల్లెపాక వెంకటస్వామి, దావీదు, ఎడ్ల యాదగిరి, బొల్లెపాక నర్సయ్య, బొల్లెపాక సంపత్, డాన్ బోస్కో యూత్ సభ్యులు, గ్రామ ప్రముఖులు, మహిళలు, యువత, క్రైస్తవ విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# జైషే కుట్రలో హమీమ్ అరెస్ట్

**కోల్‌కతా, ఆగస్టు 2 (తెలంగాణ ముచ్చట్లు):** పాకిస్థాన్‌కు చెందిన జైషే మహ్మద్ ఉగ్రసంస్థతో సంబంధాలు ఉన్న హమీమ్ మోండల్‌ను, అతనికి సహకరించిన జార్ఖండ్‌కు చెందిన యువతి అర్పిత సర్కార్‌ను పశ్చిమ బెంగాల్ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ కేసు దర్యాప్తు చేపట్టిన స్పెషల్ టాస్క్ ఫోర్స్ అధికారులు పలు కీలక విషయాలను వెల్లడించారు. దేశంలో అల్లర్లు సృష్టించడం, రాజకీయ నాయకులను లక్ష్యంగా చేసుకోవడం వంటి కుట్రలకు సంబంధించి నిందితుల పాత్రపై లోతుగా విచారణ కొనసాగుతోంది. దర్యాప్తులో భాగంగా ఇటీవల ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద జరిగిన విద్యార్థుల నిరసనల్లో అల్లర్లు సృష్టించేందుకు హమీమ్‌కు జైషే మహ్మద్ హ్యాండ్లర్ల నుంచి ఆదేశాలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. పోలీసు యూనిఫామ్ ధరించి నిరసన ప్రదేశంలోకి ప్రవేశించాలని, అందుకోసం మహిళలు, పురుషులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని సూచించినట్లు వెల్లడించారు. నిందితులు నిజంగా ఢిల్లీకి వెళ్లారా లేదా అనే అంశంపై వారి డిజిటల్ కమ్యూనికేషన్‌ను పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని ప్రముఖ రాజకీయ నాయకుల కదలికలపై సమాచారం సేకరించాలని కూడా హ్యాండ్లర్లు హమీమ్‌ను ఆదేశించినట్లు అధికారులు తెలిపారు. ముఖ్యంగా ప్రతిపక్ష నేత సువేంధు అధికారికి భద్రత తక్కువగా ఉండే ప్రాంతాల వివరాలు తెలుసుకోవాలని సూచించినట్లు విచారణలో వెల్లడైంది. ఈ కుట్ర వెనుక మరింత పెద్ద నెట్‌వర్క్ ఉండే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకుని దర్యాప్తు విస్తరించారు. నాలుగేళ్ల క్రితం ఇన్‌స్టాగ్రామ్ ద్వారా హమీమ్‌కు పరిచయమైన జార్ఖండ్ యువతి అర్పిత సర్కార్ అతనికి కీలకంగా సహకరించినట్లు పోలీసులు గుర్తించారు. చిన్నస్థాయి రాజకీయ నాయకులతో పరిచయాలు పెంచుకుని, వారి ద్వారా ప్రముఖ నేతల వివరాలు సేకరించడం, తమ అనుచరులను రాజకీయ పార్టీల్లో కార్యకర్తలుగా చేర్పించడం వంటి పనుల్లో ఆమె పాత్ర ఉన్నట్లు అధికారులు తెలిపారు. బెంగాల్‌కు చెందిన ఓ మంత్రి కుమారుడిని హనీట్రాప్ ద్వారా కిడ్నాప్ చేసి డబ్బు వసూలు చేయాలనే కుట్ర కూడా వీరిద్దరూ పన్నినట్లు వెల్లడించారు. అర్పిత సర్కార్‌కు పలువురు రాజకీయ నాయకులతో పరిచయాలు ఉన్నాయని, వారి వ్యక్తిగత, రాజకీయ సమాచారం హమీమ్‌కు చేరవేసినట్లు దర్యాప్తులో తేలిందని అధికారులు పేర్కొన్నారు. దేశంలో తీవ్రవాద భావజాలాన్ని వ్యాప్తి చేయడం, యువతను ఉగ్రవాద సంస్థల్లో చేర్చేందుకు అవసరమైన నెట్‌వర్క్ ఏర్పాటులో ఈ ఇద్దరూ పనిచేసినట్లు అనుమానిస్తున్నారు. నిందితులు పాకిస్థాన్‌లోని హ్యాండ్లర్లతో ఎన్‌క్రిప్టెడ్ సందేశాల యాప్‌ల ద్వారా కొన్నేళ్లుగా సంబంధాలు కొనసాగించినట్లు దర్యాప్తు సంస్థలు వెల్లడించాయి. వారి వద్ద యునైటెడ్ కింగ్‌డమ్, మెక్సికోకు చెందిన అంతర్జాతీయ సిమ్‌కార్డులు కూడా స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ వ్యవహారంలో మరికొందరి పాత్రపై దర్యాప్తు కొనసాగుతోందని, దేశ భద్రతకు ముప్పు కలిగించే అన్ని కోణాల్లో విచారణ చేపడుతున్నట్లు స్పష్టం చేశారు.





# తల్లిపాలే శిశువుకు తొలి వరం

**డెస్క్, ఆగస్టు 2 (తెలంగాణ ముచ్చట్లు):** ప్రపంచ తల్లిపాల వారోత్సవం ప్రతి ఏడాది ఆగస్టు 1 నుంచి 7 వరకు ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారు. తల్లిపాల ప్రాముఖ్యతను ప్రతి కుటుంబానికి చేరవేయడం, నవజాత శిశువుల ఆరోగ్యాన్ని కాపాడడం, తల్లిపాలను ప్రోత్సహించడం ఈ వారోత్సవం ప్రధాన లక్ష్యం. ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఐక్యరాజ్యసమితి బాలల నిధి ఆధ్వర్యంలో వివిధ దేశాలు ఈ వారోత్సవాన్ని నిర్వహిస్తున్నాయి. ఈ ఏడాది ఆగస్టు 3న వారోత్సవం మూడో రోజుకు చేరుకుంది. ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, విద్యాసంస్థల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ తల్లిపాల ప్రాధాన్యాన్ని ప్రజలకు వివరిస్తున్నారు. శిశువు జన్మించిన తొలి గంటలోనే తల్లిపాలు పట్టించడం అత్యంత కీలకమని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. పుట్టిన వెంటనే వచ్చే ముర్రుపాలు శిశువుకు సహజ రోగనిరోధక శక్తిని అందించే అమూల్యమైన వరంగా భావిస్తారు. ఇందులో ఉండే పోషకాలు, ప్రతిరక్షకాలు శిశువును అనేక అంటువ్యాధుల నుంచి రక్షిస్తాయి. జన్మించిన మొదటి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫారసు చేస్తోంది. ఈ దశలో ఇతర ఆహారాలు లేదా నీరు కూడా అవసరం ఉండదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. తల్లిపాలు శిశువుకు సంపూర్ణ ఆహారం మాత్రమే కాదు, సంపూర్ణ ఆరోగ్యానికి పునాది కూడా. శిశువు ఎదుగుదలకు అవసరమైన ప్రోటీన్లు, కొవ్వులు, విటమిన్లు, ఖనిజ లవణాలు, రోగనిరోధక శక్తిని పెంచే పదార్థాలు సహజసిద్ధంగా తల్లిపాల్లో



ఉంటాయి. ఇవి శిశువు మెదడు అభివృద్ధికి, ఎముకల దృఢత్వానికి, జీర్ణవ్యవస్థ మెరుగుదలకు తోడ్పడతాయి. తల్లిపాలు తాగే పిల్లల్లో విరేచనాలు, శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్లు, అలర్జీలు, పోషకాహార లోపం వంటి సమస్యలు తక్కువగా కనిపిస్తాయని అనేక అధ్యయనాలు వెల్లడించాయి. తల్లిపాలు శిశువుకే కాకుండా తల్లి ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తాయి. ప్రసవం తర్వాత గర్భాశయం త్వరగా సాధారణ స్థితికి చేరుకోవడంలో తల్లిపాలు దోహదపడతాయి. అధిక రక్తస్రావం తగ్గడం, తల్లి శరీర బరువు క్రమంగా నియంత్రణలోకి రావడం, రొమ్ము క్యాన్సర్, అండాశయ క్యాన్సర్ వంటి కొన్ని వ్యాధుల ప్రమాదం తగ్గడం వంటి ప్రయోజనాలు కూడా ఉన్నాయి. అలాగే తల్లి, బిడ్డ మధ్య ప్రేమానుబంధాన్ని మరింత బలపరిచే సహజమైన ప్రక్రియ కూడా తల్లిపాలే. ఆధునిక జీవనశైలి, ఉద్యోగ ఒత్తిడి, అపోహలు, వాణిజ్య ప్రకటనల ప్రభావంతో కొంతమంది తల్లులు ప్రత్యామ్నాయ పాలపొడులపై ఆధారపడుతున్నారు. అయితే తల్లిపాలకు ప్రత్యామ్నాయం ఏదీ లేదని వైద్య నిపుణులు పదేపదే చెబుతున్నారు. అత్యవసర వైద్య పరిస్థితులు మినహా ప్రతి తల్లి తన బిడ్డకు తల్లిపాలు ఇవ్వాలని సూచిస్తున్నారు. కుటుంబ సభ్యులు కూడా బాలింతలకు మానసికంగా, శారీరకంగా అండగా నిలవడం అత్యంత అవసరమని నిపుణులు పేర్కొంటున్నారు. ఉద్యోగినుల విషయంలో తల్లిపాల అందజేతకు అనుకూలమైన వాతావరణం కల్పించడం కాలానుగుణ అవసరంగా మారింది. ప్రసూతి సెలవులు, కార్యాలయాల్లో తల్లిపాలు సేకరించి భద్రపరిచే సౌకర్యాలు, శిశు సంరక్షణ కేంద్రాల ఏర్పాటు వంటి చర్యలు తల్లిపాలను ప్రోత్సహించడంలో కీలకంగా ఉంటాయి. ప్రభుత్వాలు, ప్రైవేటు సంస్థలు ఈ అంశంపై మరింత దృష్టి సారించాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. భారతదేశంలో జాతీయ ఆరోగ్య మిషన్, మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖలు తల్లిపాల ప్రోత్సాహానికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నాయి. గర్భిణులు, బాలింతలకు ప్రత్యేక శిక్షణ, పోషకాహార సలహాలు, శిశు సంరక్షణ మార్గదర్శకాలు అందిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి తల్లిపాలపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ చర్యల వల్ల తల్లిపాల ప్రాధాన్యంపై ప్రజల్లో చైతన్యం క్రమంగా పెరుగుతోంది. తల్లిపాలు ఇవ్వడంపై సమాజంలో ఇంకా కొన్ని అపోహలు కొనసాగుతున్నాయి. ముర్రుపాలు పనికిరావని, తల్లికి జలుబు లేదా స్వల్ప అనారోగ్యం ఉంటే తల్లిపాలు ఇవ్వకూడదని కొందరు భావిస్తుంటారు. అయితే ఇవి శాస్త్రీయ ఆధారాలు లేని అపోహలని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. ఇలాంటి అపోహలను తొలగించేందుకు విస్తృత ప్రచారం, ఆరోగ్య విద్య అవసరమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in